పత్రికాప్రకటన కాకినాడ అక్టోబరు 4, 2019.

ఆక్వా జోన్ లోవున్న మంచినీటి చెరువుల్లో చేపల పెంపకానికి వచ్చిన 204 ధరఖాస్తులు, ఉపునీటి చెరువుల్లో రొయ్యల పెంపకానికి వచ్చిన 2183 ధరఖాస్తులను డిఎల్‌సి ఆమోదించడం ద్వారా అనుమతించడం జరిగిందని జిల్లా కలక్టరు డి.మురళీధర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం నాడు కాకినాడ కలక్టరేట్ లో సంబంధిత శాఖల అధికారులతో మంచినీటి చేపల చెరువులు, ఉప్పునీటి రొయ్యల చెరువుల అనుమతులపై జిల్లా కలక్టరు అధ్యక్షతన జిల్లా స్థాయి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలక్టరు మురళీధర్ రెడ్డి మాట్లాడుతూ 400 హెక్టార్లలో ఉన్న ఆక్వా కల్చరు సాగును క్రమబద్ధీకరించడం జరిగిందని తెలిపారు. అదే విధంగా జిల్లాలో ఆక్వా చెరువులకు 7120 విద్యుత్ కనెక్షన్స్ వున్నాయని, వాటిని పరీక్షించగా 3131 ధరఖాస్తులు నకిలీ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లతో అనుమతులు పొందిన వారికి 3నెలల గడువు ఇచ్చి సరైన రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లు తెచ్చుకోవాలని, లేని యెడల విద్యుత్ కనెక్షన్లను తొలగించాలని ఈ 3నెలలకు మాత్రమే విద్యుత్ సబ్సిడీ ఇవ్వాలని కలక్టరు ఆదేశించారు. ఆక్వా జోన్‌లో లేని సాగులో వున్న ఆక్వా చెరువులను మండల స్థాయి కమిటీ పరిశీలించి నిబంధనలకు అనుకూలంగా ఉన్న చెరువులకు అనుమతులు మంజూరు చేయాలని నిబంధనలు పాటించని చెరువులను మూసి వేయాలని కలక్టరు మత్స్యశాఖ డిడిని ఆదేశించారు. మీసేవ కేంద్రాల్లో ఆక్వా చెరువుల అనుమతుల మంజూరుకు వచ్చిన 380 ధరఖాస్తులను మత్స్యశాఖ అధికారులు టీమ్‌లుగా ఏర్పడి యుద్ధ ప్రాతి పధికన పరిశీలించాలని కలక్టరు ఆదేశించారు. ఇప్పటి నుండి ప్రతి నెల 2వ సోమవారం, 4వ సోమవారం క్రమంగా డిఎల్‌సి సమావేశాలు నిర్వహించాలని కలక్టరు మురళీధర్‌రెడ్డి సూచించారు. పెండింగులో వున్న ఆక్వాసాగు అనుమతులకు వచ్చిన ధరఖాస్తుల సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కలక్టరు మురళీధర్‌రెడ్డి మత్స్యశాఖ డిడిని ఆదేశించారు.

ఈ సమావేశంలో మత్స్యశాఖ డిడి జయరావు, జెడ్.పి సిఇఓ ఎమ్.జ్యోతి, పోల్యూషన్ కంట్రోల్ బోర్డు ఇఇ ఎ.రామారావునాయుడు, వ్యవసాయశాఖ డిడి పివిఎన్ నాగాచారి, ట్రాన్స్ కో ఎస్.ఇ, తదితరులు పాల్గొన్నారు.

( సమాచార శాఖచే జారీ)